విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను పటిష్టంగా అమలుచేయాలి

నెల్లూరు కలెక్టర్ యంహరినారాయణన్ ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖల ద్వారా క్షేత్ర స్థాయిలో చేపట్టిన కార్యక్రమాలనుపటిష్టంగా అమలుచేయడంతో పాటుసంబంధిత డేటాను ఎప్పటి కప్పుడుఆన్ లైన్లో నమోదుఅయ్యేలాచర్యలుతీసుకోవాలని కలెక్టర్ యంహరినారాయణన్ అధికారులను ఆదేశించారు. గురువారం నెల్లూరు కలెక్టరేట్‌లోని తన చాంబర్ లో కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ విద్యా శాఖ స్త్రీ శిశు సంక్షేమశాఖలఅధికారులతోసమావేశమై సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగాజిల్లాలో అమలు జరుగుచున్న కార్యక్రమాల పురోగతిపై సమీక్షించి తగు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖల ద్వారా క్షేత్ర స్థాయిలో అమలు చేస్తున్న కార్యక్రమాల పురోగతిపై ప్రతి వారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షించామన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా ప్రాధాన్యతఇండికేటర్లక్ష్య సాధనకు సంబంధిత జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారుసుస్థిరఅభివృద్ధి లక్ష్యాలలోభాగంగా10-19వయస్సు గల పిల్లలకు15-49 వయస్సుగల గర్భిణులకు ప్రతి నెల వైద్య పరీక్షలు జరపాలని, అలాగే గుర్తించిన రక్తహీనత వారికి ఐరన్ మాత్రలు, అదనపు పౌష్టిక ఆహారం తప్పనిసరి అందేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎత్తు తక్కువ, బరువు తక్కువ వున్న 5 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి వారికి అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందేలా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలుచేపట్టాలన్నారు.జిల్లాలో అమలు జరుగుచున్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంలో ఎప్పటికప్పుడు డేటా ను ఆన్ లైన్ లో నమోదు చేసేలా అధికారులు కృషి చేయడంతో పాటుసుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నురూపొందించాలని కలెక్టర్,అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలోజిల్లావిద్యాశాఖాధికారి గంగా భవాని, ఐసీడీఎస్ పిడి హేన సుజన, సిపిఓరాజు, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, ఇంచార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా ఖాదర్ వలి, డిసిహెచ్ఎస్ డా. రమేష్ నాథ్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు బనాయిస్తే ఊరుకునేది లేదు...జనసేన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పాటూరు,కోవూరు నియోజకవర్గం లోనరాలశెట్టి మహేష్ జనసేనకు మద్దతుగా వైసిపి వారికి కౌంటర్ ప్రెస్‌మీట్ ఇచ్చిన కారణంగా వైసిపి నాయకులు అతని పై దాడి చేశారు.అంతే కాకుండా మహేష్‌పై కేసు పెట్టడానికి ప్రయత్నించడాని తెలుసుకొని. జనసేన పార్టీ కోవూరు మండల ప్రెసిడెంట్ అల్తాఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,ఉపాధ్యక్షులు సుధీర్ బద్దిపూడి,కేవీఎస్ఎస్ వర్కింగ్ ఇన్చార్జ్ సుధా మాధవ్ జనసైనికుల తో కోవూరు పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి దుర్భాష లాడింది. దాడికి దిగింది. వైసిపీ నాయకులేనని గ్రామస్తులను విచారించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమంగా కేసు పెట్టిన యెడల మేము ఇచ్చిన కేసు కూడా తీసుకోవాలని సిఐని కోరారు. అధికార పార్టీ ఒత్తిడితో మహేష్ మీద అక్రమంగా చేసి బనాయిస్తే జన సైనికులతో పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలపాలని జన సైనికులకు పిలుపు నిచ్చారు.

విజయవంతంగా జగనన్న మళ్లీ సీఎంగా కార్యక్రమం

విశాలాంధ్ర-లింగసముద్రం : మండల కేంద్రం లింగసముద్రంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని వైసీపీ నాయకులు ప్రజాపతి నిధులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత దేవంగత ప్రజా నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం జగనన్నకు శబ్దం కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ప్రభుత్వం ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతో కలిగిన బోర్డును నాయకులు ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా ముఖ్యమంత్రి వివిధ సంక్షేమ పథకాలు ద్వారా ప్రతి కుటుంబానికి చేయూత అందించారన్నారు. విద్యా దీవెన చేతివృత్తులకు సహకారం పెన్షన్ ఆరోగ్యశ్రీ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలబడ్డారని అలాంటి జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రి చేయటమే మన అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నా కృష్ణయ్య, మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి జెసిఎస్ మండల కోఆర్డినేటర్ కృష్ణారెడ్డి జడ్పిటిసి నళిని పద్మ నాయకులు మేకసబోయిన శ్రీనివాస్, పులి రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

14 నుండి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: ఈ నెల14 నుండి 20వరకు గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నామని బుచ్చిరెడ్డిపాలెం శాఖా గ్రంథాలయ అధికారిణీ కే. మంజులత తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెం శాఖా గ్రంథాలయంలో గురువారం వారోత్సవాల కృత్యమాలికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 14న గ్రంథాలయం వారోత్సవాలను ప్రారంభించి నెహ్రూ చిత్రపటానికి ఘనంగా నివాళులు, 15వ తేదీ పుస్తక ప్రదర్శన, 16వ తేదీ గ్రంథాలయ ఉద్యమ మహోన్నతులైన డాక్టర్ ఎస్. రంగనాథన్,అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం తదితరుల సంస్మరణ, 17వ తేదీ కవి సమ్మేళనం,18వ తేదీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, 19వ తేదీ మహిళా దినోత్సవం సందర్భంగా భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ చిత్రపటానికి ఘన నివాళి, 20వ తేదీ అక్షరాస్యతా దినోత్సవం, గ్రంథాలయ వారోత్సవ ముగింపు వేడుకలు, బహుమతి ప్రధానం జరుగుతుందని వివరించారు. ఈ వారోత్సవాలలో గ్రంథాలయాల ఆవశ్యకత,పుస్తక పఠనం వలన ప్రయోజనాలు, ఆటలు, క్విజ్ పోటీలుంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పుర ప్రముఖులు, ఉపాధ్యాయులు, ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ గ్రూపు సభ్యులు గండికోట సుధీర్ కుమార్, స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాపూరులో పల్లెకు పోదాం-పాపకన్ను

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీలోని రాపూరు టౌన్ సచివాలయం 1 లో పల్లెకు పోదం డిస్ప్లే బోర్డుల కార్యక్రమ నిర్వహించారు. మండల వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు పాపకన్ను దయా కర్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలోరాపూరులోని సచివాలయం1లో గు రువారం మధ్యాహ్నం 3 గంట ల నుండి 5 గంటలవరకు జరిగిన డిస్ప్లే బోర్డు కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సీపి అధ్య క్షులు పాపకన్ను దయాకర్ రెడ్డిరాపూరు మండల వ్యవసాయ మండలి చెర్మన్, ప్రముఖపుణ్య క్షేత్రమైన పెంచలకోన దేవస్థాన మాజీ పాలకవర్గ చెర్మన్ నెల్లూ రు రవీంద్రారెడ్డి,రాపూరు మండ ల జెసిఎస్ ఇన్చార్జిలక్ష్మీనారయ ణరెడ్డి,మండల సీని యర్ వైఎ స్ఆర్ సిపి నాయకులు శ్రీకిరెడ్డి రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్ శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి, రా పూరుఎంపీపీ కుమ్మరి గుంట ప్రసన్న,వైస్ ఎంపిపి పోలంరెడ్డి పెంచల రెడ్డి,సర్పంచ్ భూపతి జయ మ్మ,మండల నాయకులు దుగ్గి రెడ్డి నరసింహారెడ్డి, ఏటూరు మొరళి మోహన్ రెడ్డి,బండి రత్నాకర్ రెడ్డి, మధుసూధన రె డ్డి,మాదమాల పిచ్చిరెడ్డి,సయ్య ద్ ఆరీఫా,మండల నాయకు ల తో ప్రజానాయకుల తో డిస్ప్లే బోర్డు కార్యక్రమము నిర్వహించారు,అసమావేశంలో పాపక న్ను దయాకర్ రెడ్డి,నెల్లూరు రవీంద్రా రెడ్డి,శ్రీకి రెడ్డి శశిధర్ రెడ్డి,భూపతి జయమ్మ, సయ్య ద్ ఆరీఫా పలువురుగత నాల్గు సంవత్స రాలుగా సెక్రటేరియట్ లో అమ లు చెయబడిన డైరెక్ట్ బెనిఫిట్స్ ట్రాన్ఫర్ మరియు నాన్ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్ఫర్ లబ్ధిపొందినస్కీమ్ ల యొక్క సంగ్రహ వివర ములు తెలియజేసారు.సాయంత్రం జెండా అవి ష్కరించారు.రాత్రి భోజనం కార్యక్రం అయిన తరువాత అక్కడె బస చెయడం జరిగింది.ఈ కార్యక్రమములో మండలస్థా యి అధికారులందరు,ప్రజా ప్ర తినిధులు,వాలంటీర్లు పాల్గొన్నారు.

నెల్లూరు ఎంపిగా పోటీ.. మీ అందరి ఆశీస్సులుకావాలి

సామాజిక సాధికార బస్సు యాత్రలో వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కావలి నియోజకవర్గంలోని కావలి పట్టణం లో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రకు జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ముందుగా కావలి సమీపంలోని ఆర్.ఎస్.ఆర్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి రాజ్యసభ సభ్యులు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రీజినల్ కోఆర్డినేటర్ విజయ సాయి రెడ్డి , రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు , కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సామాజిక భద్రత సలహాదారు జూపూడి ప్రభాకర్, కర్నూల్ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ , సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తో కలిసి హాజరయ్యారు. అనంతరం అక్కడే వివిధ వర్గాలకు చెందిన మేధావులతో సమావేశం నిర్వహించారు. మేధావులు దృష్టికి తెచ్చిన పలు అంశాలపై చర్చించారు.

ఉదారత చాటుకున్న వీపీఆర్ :సమావేశం అనంతరం నెల్లూరు సిటీలోని జెండా వీధికి చెందిన జాతీయ క్రీడాకారుడు, బాడీ బిల్డర్ పఠాన్ షబ్బీర్ ఖాన్ కు ప్రోత్సాహకంగా రూ.2.5 లక్షల చెక్కును వీపీఆర్ ఫౌండేషన్ తరఫున విజయ సాయి రెడ్డి చేతుల మీదుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అందించారు. బాడీ బిల్డింగ్‌లో మరింత ఉన్నతంగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం కావలి పట్టణానికి చేరుకున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణం లోని ఒంగోలు బస్టాండ్ నుంచి పాదయాత్ర ప్రారంభించారు. సమీపంలో ఉన్న దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బీపీఎస్ సెంటర్ వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన వేదిక పై శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగం కావడం సంతోషంగా ఉందన్నారు. జగనన్న ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు చేసిన మేలును తెలిపే యాత్ర ఇది అని పేర్కొన్నారు. రాష్ట్రంలో 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇస్తే.. అందులో 80 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకే దక్కాయి. అందుకే సామాజిక న్యాయంలో ఓట్లు అడిగే దమ్ము సీఎం జగన్ గారికే ఉంది. కావలి నియోజకవర్గంలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా బీసీలకు 731 కోట్లు, ఎస్సీల కోసం 355 కోట్లు, ఎస్టీల కోసం 163 కోట్లు, మైనారిటీ కోసం 25 కోట్లు ఖర్చు చేశారు. ఇంత మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని అందరూ ఆశీర్వదించాలి. వచ్చే ఎన్నికల్లో నెల్లూరు ఎంపిగా పోటీ చేస్తున్న నాకు మీ అందరి ఆశీర్వాదం కావాలి. అలాగే కావలికి ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్న రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో,మంత్రి సీదిరి అప్పల రాజు , రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, సామాజిక భద్రత సలహాదారు జూపూడి ప్రభాకర్, కర్నూల్ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, వార్డు మెంబర్స్ పాల్గొన్నారు.

నారుమళ్లకు సాగునీరు వెంటనే విడుదల చేయాలి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : జిల్లాలో రబీ సాగు ప్రారంభమై నెల రోజులు గడుస్తుందని, అయినప్పటికీ రైతులు సాగునీటి కోసం ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని అఖిలపక్షం రైతు సంఘం, ఏపీ రైతు సంఘం జిల్లా కన్వీనర్లు గంగపట్నం రమణయ్య, ఎస్ కే.షాన్ వాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంతపేటలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నాలుగు లక్షల ఎకరాలకి 5 టీఎంసీల నీరు కావాల్సి ఉందన్నారు. రైతుల సమస్యలు మంత్రులు, పట్టించుకోవడంలేదని, ఇరిగేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఎంతవరకు సబబుని ప్రశ్నించారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు వెంకటరమణయ్య, శేఖర్ పాల్గొన్నారు.

పేదలు ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయం

విశాలాంధ్ర-అనుమ సముద్రంపేట : రాష్ట్రంలో పేద బడుగు బలహీనవర్గాల ప్రజలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ప్రతి కుటుంబంలో వెలుగు చూడాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఏఎస్ పేట మండలం అనుమసముద్రం గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే నినాదంతో సర్పంచ్ హజరత్ అమ్మ అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈవోపీఆర్డి భరత్ పర్యవేక్షణలో ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జే సి ఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి మాట్లాడారు. ప్రతిపక్షాలు కల్లబొల్లి మాటలతో ప్రజల మనసులను మరలించేందుకు ప్రయత్నిస్తున్నారని వారి ప్రయత్నాలకు అడ్డుకట్ట వేసి ఓటు ద్వారా వైఎస్ఆర్సిపి ని గెలిపించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి,జడ్పిటిసి పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ, మండల జెసిఎస్ కన్వీనర్ వెంకట రమేష్ రెడ్డి, ఏవో శ్రీనివాసులు ,ఈవోపీఆర్డి భరత్ ,మండల కో ఆప్షన్ సంధాని భాష, మాజీ కోఆప్షన్ రియాజ్ అహ్మద్ ,మైనార్టీ నాయకులు షౌకత్ అలీ, ఉప సర్పంచ్ షేరాజ్ అలీ, గృహసారథులు శ్రీనివాసులు రెడ్డి, నాయకులు పటాన్ అస్లాం, మాజీ సొసైటీ డైరెక్టర్ వెంకటరమణారెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

మాలెపాటిసత్తాఏమిటో వైకాపా నేతలకే బాగా తెలుసు

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మండలంలో మంగళవారం వైకాపా నాయకులు చేసిన ఆరోపణలపై మండల తెలుగుదేశం నాయకులు తీవ్రంగాస్పందించారు. తెలుగుదేశం పార్టీకార్యాలయంలో గురువారం మండల తెలుగు దేశంపార్టీకన్వీనర్ మాలెపాటినాగేశ్వరరావు ఆధ్వర్యంలోనిర్వహించారు. విలేకరులసమావేశంలోవారు మాట్లాడుతూ పదే పదే వైకాపా నాయకులుఆరోపణలుచేస్తున్న కావలి నియోజకవర్గంతెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాలెపాటి సుబ్బానాయుడు సత్తాఏమిటో వైకాపా నాయకులకే బాగా తెలుసునన్నారు నోరుమెదపితే ఎదురుదాడి కాలుకదిపితే గృహ నిర్బంధం, అక్రమకేసులు బనాయించే ధ్యేయంగా వైసీపీ పనిచేస్తోందన్నారు. ప్రస్తుతపరిస్థితులలో నియోజకవర్గంఇన్చార్జ్ బాధ్యతలు చేపట్టిన తరువాత అడుగడుగునా వైకాపా అక్రమాలు ఎండగడుతున్న మాలేపాటి సత్తాఏమిటో వారికే బాగాతెలుసు అన్నారు. నీరుచెట్టు అవినీతిఅని పదేపదే వల్లివేసే నాయకులు వారిపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతేఅవినీతిజరగలేదని తేల్చినకోర్టుఆదేశాల మేరకు బిల్లులు చెల్లించిన విషయంగుర్తు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా బోగోలులో గడచిన నాలుగున్నర ఏళ్లలో ఎంత అవినీతి నిగ్గు తేల్చారో చెప్పాలన్నారు. ఇకనైనా ప్రతిపక్షాలనువిమర్శించేముందు తమపరిస్థితిని గుర్తించి వ్యవహరిస్తే బాగుంటుందని హితవు పలికారు పైకార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పోతుల వారి నిశ్చితార్థ మహోత్సవంలో ఇంటూరి రాజేష్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఒంగోలు సౌత్ బైపాస్ రోడ్డులోని సాయి ఐటీఏ కన్వెన్షన్ లో మాజీ శాసన సభ్యులు పోతుల రామారావు సోదరుడు పోతుల రాజేంద్రప్రసాద్ - చైతన్య ల కుమార్తె చి"ల "సౌ" గౌతమి సిరి - నిఖిల్ చౌదరి నిశ్చితార్థ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతనవధూవరుల వారి దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో కొనసాగాలని ఆశీర్వదించి న తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

రాధాకృష్ణ జ్యువెలర్స్‌లో బంగారం చోరీ

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : కందుకూరు గురువారం సాయంత్రం మూడు గంటల సమయంలో షాపులోకి వస్తువులు కొనడానికి వచ్చి దాదాపు 40 నిమిషాల పాటు వస్తువులను చూస్తూ షాపు యజమాని ఇంకొక పని చూసే లోపు 60 గ్రాములు విలువ గలిగిన బంగారం ప్యాకెట్లు తీసుకొని అర్జెంటుగా వెళ్లాలని వెళ్లిపోయిన వైనం. ఆమె వెళ్లిన తర్వాత వస్తువులు చెక్ చేసుకోగా ఆ ప్యాకెట్ మిస్ అయినది తెలిసింది. సిసి కెమెరాలో చూడగా ఆమె తీసుకెళ్లినట్టు కనపడింది.షాపు యజమాని సుబ్బారావు కంప్లైంట్ మేరకు టౌన్ ఎస్ఐ హనీఫ్ షాపుకు వచ్చి సీసీ కెమెరాలు పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు ఎవరైనా ఆ ఫోటో లో ఉన్న మనిషిని గుర్తుపడితే సమాచారం ఇవ్వాలని టౌన్ ఎస్సై హనీఫ్ కోరారు.

ఈ ప్రభుత్వం మాటలకి చేతలకి సుదూరం

-మాకు ఏ సంక్షేమ పథకాలు లభించిన దాఖలాలు లేవు

-ఏవేవో సాకులుచెప్పి పింఛన్లు తీసేస్తున్నారు.

-మురుగునీళ్లు, దోమలతో బతకలేక పోతున్నాం...

-ఇంటింటి ప్రచారంలో సమస్యలు చెప్పుకుంటున్న ప్రజలు

-భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీలి కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు కి ప్రజలు అనేక సమస్యలు చెప్పుకుంటున్నారు. గురువారం ఆయన కందుకూరు పట్టణం లోని 14 వ వార్డు యాదవపాలెం, చుట్టుగుంట రోడ్డు ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా స్థానికులు తమ బాధలను నాగేశ్వరావు తో చెప్పుకున్నారు. ప్రభుత్వ పథకాలు సరిగా అందడం లేదని, రకరకాల కారణాలు చెప్పి సంక్షేమ పథకాలు నిలిపివేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఒక పథకం కింద లబ్ధిదారునిగా ఎంపిక చేస్తే, మిగిలిన పథకాలకు వారిని అనర్హులుగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కరెంట్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయన్న సాకుతో, వృద్ధుల పింఛన్లు అధికంగా నిలిపివేశారని చెప్పారు. కొన్ని సంక్షేమ పథకాలలో ప్రభుత్వం చెబుతున్నట్లుగా కాకుండా, తక్కువ మొత్తాలు బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయని నాగేశ్వరరావు దృష్టికి తెచ్చారు. మరి కొన్ని ప్రాంతాలలో పారిశుద్ధ్యం, డ్రైనేజీ సమస్యలపై స్థానికులు తీవ్రంగా స్పందించారు. చిన్నపాటి వర్షానికి ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండి, తద్వారా వ్యాప్తి చెందే దోమలతో ఇళ్లల్లో ఉండలేకపోతున్నామని యాదవపాలెం వాసులు వాపోయారు. ఎన్నికల్లో గెలిపిస్తే రోడ్లు, సైడుకాలువలు నిర్మిస్తామని గతంలో చెప్పిన మహీధర్ రెడ్డి, ఎన్నికలయ్యాక కనిపించనేలేదని అన్నారు. ఈసారి ఓట్ల కోసం వస్తే తప్పక నిలదీస్తామని మహిళలు తెలిపారు. ఈ ప్రభుత్వంలో అన్నీ కష్టాలే తప్ప మరొకటి లేదని, ఇలాంటి ప్రభుత్వం తమకు అవసరం లేదని, రాబోయే ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసేది లేదని తెగేసి చెప్పారు.ఇంటూరి నాగేశ్వరరావు బదులిస్తూ రాష్ట్రంలో అన్ని చోట్లా ఇలాంటి పరిస్థితే ఉందని, ఒక్క ఛాన్స్ అని నమ్మించి ప్రజలను నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలన కంటే చంద్రబాబు పాలన వెయ్యిరెట్లు మేలు అన్న విషయాన్ని ప్రజలు ఇప్పటికే గుర్తించారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ఒక ప్రణాళిక ప్రకారం అన్ని వార్డుల్లో సమస్యలను పరిష్కరిస్తామని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. అందరూ ఐకమత్యంగా తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అప్పుడే మన సమస్యలన్నీ గట్టెక్కుతాయని నాగేశ్వరరావు అన్నారు. ఈసారి కందుకూరులో తన గెలుపుకు సహకరించాలని ఆయన అభ్యర్థించారు. అనంతరం జరిగిన ప్రజా వేదికలో తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోలోని అంశాలను స్థానికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు గుమ్మడి బ్రహ్మయ్య, కాకుమాని మాల్యాద్రి, గల్లా రాధ, గల్లా రమణయ్య, మల్లెబోయిన ప్రసాదు, కుంచాల సురేష్, గుమ్మడి శ్రీనివాసులు, గుమ్మడి శివ, ముచ్చు వెంకయ్య, తూపిలి వెంకటరావు, పిరతల బాలాజీ, దామచర్ల మాల్యాద్రి, నల్లూరి సుబ్బారావు, పొడపాటి రవికుమార్, కంద్రా హరిబాబు, పాపనబోయిన మహేష్, చల్లా రామకృష్ణ, వరపర్ల కృష్ణ, కాకుమాని రవి, గోలి వెంకటేశ్వర్లు, నాయకులు చదలవాడ కొండయ్య, నాదెళ్ల వెంకట సుబ్బారావు, చిలకపాటి మధు, వడ్డెళ్ల రవిచంద్ర, బెజవాడ ప్రసాద్, షేక్ మున్నా, చవిడిబోయిన వెంకటకృష్ణ, రావి వెంకటేశ్వర్లు, పిడికిటి రఘు, గల్లా భారతమ్మ, సయ్యద్ జియావుద్దీన్, షేక్ కరిముల్లా, ఉన్నం కృష్ణమోహన్, గుమ్మా శివ, మచ్చా మనోహర్, లింగాబత్తిన మల్యాద్రి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

మాఫియా మాటలను నమ్మొద్దు.. దినేష్ రెడ్డి

విడవలూరు-విశాలాంధ : ఇసుక మట్టి బ్రాందీమాఫీయాల మాటలు నమ్మొద్దని వారికి త్వరలో ప్రజలు చరమగీతం పాడబోతు న్నారని కోవూరుతెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పోలం రెడ్డి దినేష్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విడవలూరులోని ఎలగాలమ్మ గుంటలో ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు నియోజకవర్గంలో 7వేల ఇల్లు పూర్తి చేశామని ఇంకా 80 వేలగడపలు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ పాదయాత్ర మొదలై 50 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ పాద యాత్ర లో 30 గ్రామాలు తిరిగామని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల సమస్యలు తీరుస్తామన్నారు. అనంతరం విడవలూరు లోని ఇందిరమ్మ కాలనీ అరుంధతియ్యవాడలో మీ ఇంటి ఇంటికి తిరిగి. కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విడవలూరు మాజీ సహకార సంఘ అధ్యక్షులు మాతూరు శ్రీనివాసులు రెడ్డి జిల్లా టీడీపీ అధికారి ప్రతినిధి చెముకుల చైతన్య మండల టీడీపీ అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు మాజీ సర్పంచ్ దక్కా భాస్కర్,టీడీపీ నాయకులు శేషయ్య టి సుధాకర్. తెలుగుదేశం మండల మహిళా అధ్యక్షురాలు కామేశ్వరమ్మ భువనమ్మ పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్.పి.జి వినియోగదారిగా నిలిచిన భారత్ :బోలా శీను



విశాలాంధ్ర -మనుబోలు: దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ద్వారా ప్రపంచంలో అతిపెద్ద ఎల్పిజి వినియోగదారిగా నిలిచినదని జిల్లా బిజెపి నేత బోలా శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువార ఈ సంద ర్భంగా అయన మీడియాతో మాట్లాడుతూ మాన్యశ్రీ భారత ప్రధాని నరేంద్ర మోడీ దారిద్ర రేఖకు (బి.పి.ఎల్) దిగువన ఉన్న కుటుంబాలకు చెందిన మహిళలకు ఉచితంగా ఎల్.పి.జి కనెక్షన్లను అందించడానికి రూపొందించిన పథకం ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథక మని అన్నారు.లబ్ధిదారుల్లో ఎస్సీ,ఎస్టీ వర్గాలే 3.995 కోట్లు ఉన్నారని తెలిపారు.ఈ ఏడేళ్లలో 99.6% ఇళ్లకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరిందని తెలిపారు..ఈ పథకం ద్వారా ఏడేళ్లలో 10.35 కోట్ల ఇళ్లకు ఉచితంగా ఎల్.పి.జి కనెక్షన్లు,ప్రపంచంలో అతిపెద్ద ఎల్.పి.జి వినియోగదారిగా భారతదేశం నేడు అగ్రగామిగా నిలిచిందని అన్నారు.

వాలంటీర్లకు " ఆడుదామా ఆంధ్ర" పై శిక్షణ

విశాలాంధ్ర-రాపూరు: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం గ్రామ వాలంటీర్లుకు ఆడుదామా ఆంధ్ర కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు మండలాభివృద్ధి అధికారి అప్పాజీ తెలియ జేశారు.మండల విద్యాశాఖ అధికారి, ఫిజికల్ డైరెక్టర్ రమేష్, బాయ్స్ హైస్కూ ల్,జడ్పీహైస్కూల్ కందలేరు, జడ్పీ హైస్కూల్,జడ్పీ హైస్కూల్ సిద్ద వరం, బాలికల ఉన్నత పాఠశాల రాపూరు, పిఈటి ఉపాధ్యాయులు హాజరై శిక్షణా తరగతులు నిర్వహించారు.

అంత్యక్రియలకు చల్లాయానాది కుటుంబానికి రూ.1000 వితరణ

విశాలాంధ్ర-రాపూరు: రాపురులోని తూర్పు అగడ్త కట్ట చల్లా యానా దులు కుటుంబానికి చెందిన యాకసిరి అంకమ్మ ,(భర్త లింగయ్య) అనారోగ్యంతో మరణించారు. అమె అంత్యక్రియల నిమిత్తం కూతురు కాంతమ్మకు స్నేహ హస్తం ఫౌండేషన్ ద్వారా పాలవల్లి హరనాథ్ రూ. 1000 (వెయ్యి)అందించారు. గత కొ న్ని సంవత్సరాలుగా తూర్పు అగడ్త కట్టనందు గల చల్లా యా నాదుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించిన పాలవల్లి హరనాథ్‌కి స్నేహహస్తం తరఫున ధన్యవాదాలు తెలియ జేసారు.

ఆదరణ కేంద్రంలో విష్ణువర్థన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మండలం ముంగమూరు తోటల వద్ద గోలలభవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఎయిడ్స్ ఆదరణకేంద్రంలో గురువారం మాజీఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్థన్ రెడ్డి జన్మదిన వేడుకలను బోగోలులోని ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనాథలకు భోజనం, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్థన్ రెడ్డి అభిమానులు కర్రెద్దుల రాజేష్ గంజిజయ రామ్ యస్.సతీష్ వి.ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

నిరంతర పారిశుద్ధ్యం..వార్డు సభ్యురాలు ఆరీఫా లక్ష్యం

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు మేజర్ పంచాయతీ లో వార్డు సభ్యులు వారివారి వార్డులలో పారిశుధ్య పనులను పంచాయ తీ కార్మికులచె దగ్గర వుండి చేయిస్తున్నారు, అందులో 7వ వార్డు సభ్యురాలు సయ్యద్ అరీఫా వార్డులోని ప్రజలకు పారిశుద్ధ్యం పై తీసుకోవలసిన జాగ్రత్తలు, పద్దతుల గురించి తెలియజెస్తు,వీధిలైట్లు, నీటి సమస్యలున్న, డ్రైనేజ్ సమస్యలు, పారిశుధ్య సమస్యలు వార్డు నివాసస్థులు తెలియ జేసిన వెంటనే అమస్యలని తీరుస్తు,ప్రజల మన్ననలు పొందారు.వర్షం మూడురోజులు నుండి పడుతున్న వర్షంలో కూడా పారిశుధ్యం పై ప్రత్యక్ష పర్యవేక్షణలో కార్మికులతో పనిచేయిస్తున్నారు. సేవాకార్యక్రమంలో ముందున్న సయ్యద్ ఆరిఫా విద్యావంతురాలు. 7 వార్డు మెంబరే కాకుండా అందరికి సేవలందించే అందుకు మేజర్ పంచాయతీ సచివాలయం బిట్ 1కన్వీనర్‌గా, ఎస్టీ,ఎస్సి, బిసి, మైనారిటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలుగా కూడా సేవలందిస్తున్నారు.

17 నుంచి అయ్యప్ప స్వామి దేవస్థానంలో మండల పూజలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నగరంలోని వేదాయపాలెం శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థానంలో అయ్యప్ప స్వామి వారికి 37వ వార్షిక మండల పూజలు నవంబర్ 17 నుంచి డిసెంబర్ 27 వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు గూడల శేషగిరిరావు, తెలిపారు. గురువారం స్థానిక అయ్యప్ప దేవస్థానం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అయ్యప్ప స్వామికి గత 37 సంవత్సరాలుగా కేరళ సాంప్రదాయంగా మండల పూజల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 16వ తేదీ సాయంత్రం ఏడు గంటలకు కేరళ కార్తీక మాసంప్రారంభపురస్కరించుకొని ధ్వజారోహణం అయ్యప్ప స్వామి వారి 18 మెట్ల పడిపూజ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శికత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య, కత్తి మోహన్‌రావు బొగ్గుల మురళీమోహన్ రెడ్డి సునీల్ రెడ్డి,ముంగమూరు చైతన్య రెడ్డి పాల్గొన్నారు.

నిశ్చితార్థ వేడుకకు హాజరైన ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కందుకూరు మాజీ ఎమ్మెల్యేపోతుల రామారావు సోదరుడైన పోతుల ప్రసాద్ కుమార్తె నిశ్చితార్థ వేడుక ఒంగోలులోని ఐటీఏ కన్వెన్షన్‌లో జరిగింది. గుంటుపల్లి శ్రీదేవి రాజకుమార్ దంపతుల కుమా రుడు నిఖిల్ చౌదరికి పోతుల చైతన్య రాజేంద్రప్రసాద్ దంపతుల కుమార్తె గౌతమి సిరి నిశ్చితార్థ వేడుకకు హాజరయ్యారు. ఇరువురిని కందుకూరు నియో జకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ, మండల పార్టీల అధ్యక్షులు, పార్టీ నాయకులు ఉన్నారు.

నిశ్చితార్థ వేడుకకు హాజరైన ప్రముఖులు

విశాలాంధ్ర - కావలి: ఒంగోలులోని ఐటిఎ కన్వెన్షన్ లో గురువారం జరిగిన పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి దంపతుల కుమారుడు నిఖిల్ చౌదరి, టంగుటూరు కు చెందిన పోతుల రాజేంద్ర ప్రసాద్, చైతన్య దంపతుల కుమార్తె గౌతమి సిరి ల నిశ్చితార్థ వేడుకకు ప్రముఖులు హాజరయ్యారు. నెల్లూరు జిల్లా సిపిఐ కార్యదర్శి దామా అంకయ్య, కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలుగుదేశం నాయకులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు, టిడిపి రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చెంచల బాబు యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఇంటూరి శ్రీహరి, తదితరులు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు.

ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అన్యాయాలు మీకు తెలియదా?

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అన్యాయాలు మీకు తెలియదా, వాటికి కారణం మీరు కాదా అంటూ తెలుగుదేశం నాయకులు ప్రశ్నించారు. గురువారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి టిడిపి కార్యాలయం నందు రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చంచల్ బాబు యాదవ్, కావలి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర, రాష్ట్ర పార్టీ కార్యదర్శి జన్ని రమణయ్య, మాజీ ఆప్కాబ్ చైర్మన్ కొండూరు పాల్ శెట్టి, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ఏగూరి చంద్రశేఖర్, బీసీ సాధికారక సమితి సభ్యులు సోమయ్యగారి రమణ లతో సమావేశాన్ని నిర్వహించారు. ఎస్ సి, ఎస్ టీ, బిసి, మైనారిటీల వారికి గతంలో లోన్ల రూపంలో గానీ అభివృద్ధికి నాందిగా తెలుగుదేశం పార్టీ పనిచేసిందని ఇప్పుడు వైసిపి ప్రభుత్వం వారికి అన్యాయం చేస్తుందని తీవ్రంగా ఖండించారు. సామాజిక సాధికారక బస్సు యాత్ర చేపట్టే అర్హత వైసిపి నాయకులకు లేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

మనుబోలు వై నీడ్ ఏపీ జగన్ కార్యక్రమం

విశాలాంధ్ర -మనుబోలు :మనుబోలు సచివాలయం మనలో గురువారం వైనిడి ఏపీ జగన్ కార్యక్రమం సర్పంచ్ కంచి పెద్దమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు 25 శాతం మాత్రమే అందివని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీలను 99% నెరవేర్చారని అందుకే జగన్మోహన్ రెడ్డి మరల రాష్ట్రానికి కావాలని తెలిపారు. అనంతరం ఉప సర్పంచ్, జె సి ఎస్ కన్వీనర్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ పద్మజమ్మ, నెట్ క్యాప్ చైర్మన్ దాసరి భాస్కర్ గౌడ్, ఆంధ్రకు జగన్ ఎందుకు కావాలో వివరించారు. అనంతరం జగన్ రాష్ట్రానికి ఎందుకు కావాలో లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇన్చార్జ్ ప్రసాద్, ముంగర రవీందర్ రెడ్డి, దువ్వూరు సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ రాజేశ్వరి, అధికార ప్రతినిధి మహేంద్ర వర్మ, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ

విశాలాంధ్ర - ఉలవపాడు : ఉలవపాడు గ్రామంలోని కొత్త రైల్వే రోడ్డులో బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు గురువారం సాయంత్రం నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ మినీ మ్యాని ఫెస్టోలోని అంశాలను వివరిస్తూ కరపత్రాలు పంచారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో నకిలీ మద్యం వ్యాపారం విచ్చలవిడిగా సాగుతోందని విమర్శించారు. ప్రభుత్వమే నాసిరకం మద్యాన్ని అమ్ముతూ ప్రజల ప్రాణాలు బలి తీసుకుంటుందని అన్నారు.ఉలవపాడు ప్రాంతంలో అధికార పార్టీ దౌర్జన్యాలు, వేధింపులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

జలదంకి బిట్ 1 సచివాలయ పరిధిలో 26 కోట్ల సంక్షేమం

విశాలాంధ్ర- జలదంకి: జలదంకి బిట్ 1 సచివాలయ పరిధిలో అభివృద్ధి సంక్షేమం 26 కోట్ల రూపాయల నిధులతో జరిగాయని వైసిపి జలదంకి మండల కన్వీనర్ పాలపల్లి మాలకొండ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం జలదంకి బిట్ వన్ సచివాలయం వద్ద గడచిన నాలుగున్నర సంవత్సరాలలో ఆ సచివాలయ పరిధిలో జరిగిన అభివృద్ధిని తెలియజేస్తూ ఏర్పాటు చేసిన బోర్డును సర్పంచ్ చలంచర్ల అనురాధ చేతుల మీదగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పార్టీజిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కా మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తండ్రిని మించిన తనయునిగా జగనన్న పాలన రాష్ట్రంలో కొనసాగుతుందన్నారు. జలదంకి బస్టాండ్ సెంటర్లో వైయస్సార్ సిపి జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ బాబు, జడ్పిటిసి మేదరమెట్ల శివ లీలమ్మ, సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, సర్పంచ్ రావి ప్రసాద్ నాయుడు, తమ్మినేని సతీష్, జలదంకి మండలం సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, నాయకులు గుమ్మడి రమేష్, సరే శేషారెడ్డి, కోర్సపాటి రామిరెడ్డి, వల్లం రెడ్డి నరసారెడ్డి, వాక శ్రీనివాసులు రెడ్డి,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష సూపర్ సక్సెస్- జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్షకార్యక్రమంజిల్లాలోవిజయవంతమైనట్లుజిల్లాకలెక్టర్ఎం హరి నారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 30 తేదీ నుంచి ప్రారంభమై నవంబర్ 8వ తేదీ వరకు జరిగిన జిల్లా వ్యాప్తంగా అర్బన్ పరిధిలో 166, రూరల్ పరిధిలో 497 మొత్తం 663 ఆరోగ్యసురక్ష శిబిరాలను నిర్వహించి, 2,44,866 మంది ప్రజలు వైద్య సేవలు పొందారని కలెక్టర్ చెప్పారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 59362 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా 6722 మందికి కంటి శస్త్ర చికిత్సలు అవసరమనిగుర్తించారన్నారు.91,974 మందికి రక్త పరీక్షలు నిర్వహించగా, 14586 మందికి బీపీ, 9384 మందికి మధుమేహంఉన్నట్లుడాక్టర్లునిర్ధారించినట్లు చెప్పారు. 4920 మందికి చిన్న శస్త్ర చికిత్సలు, మెరుగైన వైద్య సేవలు అవసరమన్నారు.

దేశంలోనేఆంధ్రప్రదేశ్ లో బీసీలకుపెద్దపీట :విజయసాయిరెడ్డి

విశాలాంధ్ర-బిట్రగుంట : కావలి నియోజకవర్గంలోగురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీచేపట్టిన సామాజికబస్సుయాత్రకు ముందుగా బోగోలు మండలంలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కావలిశాసన సభ్యు డు రామిరెడ్డిప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మేధావుల సదస్సు నిర్వహించారు.పార్లమెంటు సభ్యులు విజయసాయిరెడ్డి మాట్లాడుతూ దేశంలోనే బీసీలకు పెద్దపీటవేసిసామాజికన్యాయం చేసినఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిదన్నారు. రాష్ట్రంలో 43మందిఎంఎల్ సిలుఉంటే వారిలో 28 మంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలుఉన్నారనివారిలో 17 మందికిక్యాబినెట్ మంత్రులుగా అవకాశంకల్పించిసామాజిక న్యాయం చేశారన్నారు భారతదేశంలో 57% బిసిజనాభా ఉన్నప్పటికీ కేంద్రంలో క్యాబినెట్ మంత్రిత్వశాఖ లేకపోవడంపట్ల అభ్యంతరంవ్యక్తంచేశారు జనాభాఆధారంగా బడ్జెట్లో కేటాయింపులు చేయకుండా కేవ లం1400 కోట్లుమాత్రమే కేటాయించారని, అవిఉద్యోగుల జీతభత్యాలకే సరి పోవన్నారు త్వరలోజనగణన కులగణన నిర్వహించి, దానిఆధారంగా రిజర్వేషన్ అమలుజరిగేలా చర్యలుచేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బీద మస్తాన్రావు వేమిరెడ్డిప్రభాకర్ రెడ్డి జూపూడిప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తగిలి కూలి మృతి

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: కూలి పనులకు పోయి పనులు చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగలడంతో పనులు చేస్తున్న మస్తాన్ అనే వ్యక్తి విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు ఏఎస్పేట చౌడేశ్వరి దేవాలయం సమీపంలోని దక్షిణ వీధిలో హైదరాబాదుకు చెందిన ఒక మహిళ ఇల్లు ఉంది. గత కొంతకాలంగా హైదరాబాదులో ఉన్న యజమానురాలు ఏఎస్ పేటకు వచ్చింది. ఇల్లు దుమ్ము పట్టి ఉండడంతో కూలి మనిషిని పిలిచి శుభ్రం చేయించే పని నిర్వహించింది. మిద్దెపై ఉన్న తీగలు చూసుకోకుండా కూలి మనిషి మస్తాన్ ఊడుస్తుండగా తీగలు ప్రమాదవశాత్తు తగిలాయి. దాంతో మస్తాన్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడు మస్తాన్ ఏఎస్ పేట దర్గాకు వచ్చి ప్రస్తుతం ఏ ఎస్ పేటలోనే ఉంటు కూలి పనులు చేస్తూ జీవనం గడుపుతున్నాడు. అందరితో మంచిగా ఉండే మస్తాన్ మృతి చెందడంతో విషాదఛాయలు కలుముకున్నాయి. విఆర్ఓ మీరావలి విద్యుత్ అధికారులు వచ్చి మృతదేహాన్ని పరిశీలించి సంఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సోలార్ కోల్డ్ స్టోరేజ్ పనులు పరిశీలన

విశాలాంధ్ర - ఉలవపాడు : మండలం పరిధిలో ని ఉద్యాన శాఖ అనుమతితో కలెక్షన్ సెంటర్, సోలార్ కోల్డ్ స్టోరేజ్ చివర దశ పరిశీలన, పర్య వేక్షణ కోసం ఉద్యాన శాఖ అడిషనల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా సూక్ష్మ నీటి పారుదల అధికారి సుధాకర్, జిల్లా ఉద్యాన అధికారి సుబ్బారెడ్డి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మామిడి రైతులకు ఉద్యాన శాఖ ద్వారా అనేక రాయితీ అవకాశాలు ఉన్నాయి అని చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ నెలలో ప్రతి ఆర్ బి కె స్థాయిలో జరిగే పూత దశలో తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణా తరగతుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల ఉద్యాన శాఖ అధికారిని జ్యోతి,సిబ్బంది, సభ్యులు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

వెల్ఫేర్ స్కీం బోర్డ్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం :బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ కార్యాలయంలో జరిగిన వెల్ఫేర్ స్కీం బోర్డ్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి గారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఇప్పటివరకు మన జగనన్న ప్రభుత్వం 2.4 లక్షల కోట్ల ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా మరియు 1.67 లక్షల కోట్లు పరోక్షంగా ద్వారా మన రాష్ట్రంలో 91.10% కుటుంబాలకు లబ్ధి చేకూర్చారు. పరిపాలన వికేంద్రీకరణ కొరకు 15,004 సచివాలయం ఏర్పాటు చేసి ఎటువంటి పొరపాట్లకు అవినీతికి తావు లేకుండా సంక్షేమ ఫలాలను అందించారు. ఈ బోర్డు నందు 2019 నుండి ఇప్పటివరకు కాజా నగర్ సచివాలయ పరిధిలో ప్రత్యక్షంగా గాను, పరోక్షంగా గాను, చేకూరిన లబ్ధి మొత్తం 15 కోట్ల 61 లక్షల 36వేల 767 రూపాయలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐదో వార్డ్ కౌన్సిలర్ షేక్ షాఫుల్ గారు, ఆరో వార్డు కౌన్సిలర్ రహమత్ భాషా, 14వ వార్డు కౌన్సిలర్ ప్రసాద్, కో ఆప్షన్ మెంబర్ ఇర్షాద్, వైఎస్ఆర్సిపి నాయకులు మల్లారెడ్డి , మురళి, చాందిని , సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

2024లో చంద్రబాబు ప్రభంజనం :మాజీ మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు నగరం 43వ డివిజన్ కోటమిట్ట, షాదీమంజిల్ తదితరప్రాంతాల్లో బాబు షూరిటీ -భవిష్యత్‌కు గ్యారెంట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు పాల్గొన్నారు.అజీజ్, కోటంరెడ్డిలతో కలిసి నారాయణ...డివిజన్‌లోని టీడీపీ నాయకులు, మాజీ కార్పొరేటర్ నిసర్, షఫీబాయ్‌లను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని నారాయణ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నరరూప రాక్షసుడు సుధీర్ అరెస్టు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సుధీర్ వద్ద ఉన్న మారణాయుధాలు అతను ఉపయోగించే టెక్నాలజీని చూసి బిత్తర పోయిన జిల్లా ప్రజలు మనిషి రూపంలో ఉన్న నరరూప రాక్షసుడు లాంటి సుధీర్ను ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి పక్కా ప్లాన్ తో కటకటాలకు పంపటం పట్ల సర్వత్ర హర్షంజిల్లా చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే కేసును ఛేదించిన ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి. గత నెల 26వ తేదీ ఆర్టీసీ డ్రైవర్ పై దారుణంగా..విచక్షణ రహితంగా దాడి చేసిన సంఘటనలో ఏ1 ముద్దాయి దేవరకొండ సుధీర్ ని జిల్లా పోలీసులు ఎట్టికేలకు అరెస్టు చేశారు.అయితే సుధీర్‌పై గత కొద్ది రోజుల నుండి స్పందన కార్యక్రమంలో భారీగా ఫిర్యాదులు రావడంతో పోలీసులు సుధీర్ పై ప్రత్యేక దృష్టి పెట్టారు.సుధీర్ ఏకంగా ఒక మాఫియా నే నడుపుతున్నాడని పోలీసుల దర్యాప్తులో తేటతెల్లమైంది.ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి దాదాపు 100 మంది పోలీస్ బలగాలతో కావలిలోని సుధీర్ ఇంటిని జల్లెడ పట్టారు. మారణాయుధాలు,.. డబ్బులు, కారులు స్వాధీనం చేసుకున్నారు. కోట్ల రూపాయలు విలువచేసే కార్లు పోలీసులువీఐపీలు ఉపయో గించేవా కీటాకీలుపదునైనకత్తులుఎయిర్ బెస్టల్స్ 4 జామర్లు రెండుఎనిమిది సెల్ ఫోన్లు9 ల్యాప్టాప్ లు .పోలింగ్ ఐరన్ స్టిక్లు రెండు లీడిండిగ్ ఐరన్ స్టిక్స్ హ్యాండ్ కప్స్..ఏడు లక్షలు నగదు.ఒకటేమిటి ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకా ఎన్నో ఎన్నెన్నో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రతిభ చూపి దేవరకొండ సుధీర్ ను అరెస్టు చేసిన డిఎస్పీ వెంకటరమణను..సిఐ గిరిబాబును ప్రత్యేకంగా అభినందించి రివా ర్డులు అందజేశారు..ఏది ఏమైనా సమాజంలో ఇలాంటి చీడపురుగులు మన ముందే తిరుగుతుంటారని అప్రమత్తంగా ఉండాలని దేవరకొండ సుధీర్ వైనం ఒక గుణపాఠంగా అనుకోవచ్చు.

కూలిన ఇళ్ళను పరిసిలిస్తున్న బిజెపి నేతలు

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని ముసునూరులో జగనన్న మెగా లే-అవుట్ లో నాసిరకంగా నిర్మించిన ఇళ్లలో జరిగిన అవినీతిపై కేంద్ర సంస్థలతో దర్యాప్తు చేపట్టాలని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్ కుమార్ డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం అధ్యక్షతన గురువారం జగనన్న లేఔట్ లో కూలిపోయిన ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూస్థానిక ఎమ్మెల్యే, గుత్తేదారుల స్వలాభం కోసం ఇండ్లను నాసిరకంగా నిర్మిస్తు న్నారని అన్నారు. జగనన్న లేఅవుట్ల పేరుతో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపించారు. పట్టణ అధ్యక్షులు కుట్టు బోయిన బ్రహ్మా నందం మాట్లాడుతూ ముసునూరు లేఔట్ లో నిర్మించే ఇల్లు మానవ నివాసయోగ్యంగా లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు లక్కరాజు భాస్కర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల మురళీకృష్ణ నాయుడు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి సి వి సి సత్యం, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతిరెడ్డి విష్ణుతేజ రెడ్డి, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి కూరాకుల సవీంద్ర, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు తూమాటి తిరుపతి స్వామి, ఎస్సీ మోర్చా పట్టణ ఉపాధ్యక్షులు కటకం మనోజ్ కుమార్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు కోసం కదంతొక్కిన విద్యార్థి, యువజన లోకం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం-కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం చేపట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయ వంతం ప్రైవేటీకరణ నిర్ణయంమార్చుకోకపోతే ప్రత్యక్ష ఆందోళనల్లోకి విద్యార్థి యువజన సంఘాలుప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై విద్యార్థి యువజన సంఘాలఉద్యమాలుకొనసాగుతాయి అని విద్యార్థి యువజన సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్చరించాయికడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు చేపట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతంగా ముగిసింది. బంద్ సందర్భంగా ఆర్టీసీ వద్ద ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్,ఎస్ఎఫ్ఐ, పిడిఎస్ యు,ఏఐఎస్బి , ఏఐడీఎస్ఓ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్కె మస్తాన్ ,ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ ఎస్కే మున్న, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి శ్రీను , పిడిఎస్యు రూరల్ అధ్యక్షుడు షారుక్ ,ఏఐఎస్బి రాకేష్,ఏఐడిఎస్ ఓ నగర కార్యదర్శి త్రినాథ్ మాట్లాడుతూ అనేక మంది విద్యార్థి యువజన నాయకులు 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం నవంబర్ 8 నాటికి వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యా సంస్థల బంద్‌కి పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని ఆలోచనను వెంటనే విరమించుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ ఫ్యాక్టరీ అనుబంధంగా ఇనుము గనులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉపయోగపడుతున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పోరాడిన అమరవీరుల త్యాగాలు స్ఫూర్తితో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యం చేస్తామన్నారు. రాయలసీమ ప్రాంతం కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని విభజన చట్టంలో పేర్కొన్న హామీ ఇంతవరకు ఏ మాత్రం అమలు చేయలేదని తెలిపారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఇవ్వకపోయినా నూతన పరిశ్రమలు ఏర్పాటు వంటి విభజన హామీలు అన్నిటిపై నిర్లక్ష్యం చేస్తూన్నారన్నారు. రాష్ట్రంలోని బిజెపి నేతలు మోడీని ఎందుకు అడగడం లేదని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి స్థానిక యువతికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు సహకరించిన ప్రైవేట్ స్కూల్స్, ప్రైవేట్ కాలేజీల యాజమాన్యం ప్రతి ఒక్కరికి, మీడియా మిత్రులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ కిషోర్, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు శివం,ఉపాధ్యక్షులు ఆకాష్, సూర్య, తయుబ్,జీవన్, సాయి, కిరణ్ , మౌళి,ఏఐవైఎఫ్,ఎస్ ఎఫ్ ఐ, పి డి ఎస్ యు, ఏఐఎస్బి, ఏ ఆర్డిఎస్ఓ,నాయకులుపాల్గొన్నారు.

నిశ్చితార్థ వేడుకలో కోటపాటి జనార్ధన్

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ :మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు సోదరుడు పోతుల ప్రసాద్ కుమార్తె నిశ్చితార్థ వేడుక ఒంగోలు లో గురువారం జరిగింది. ఈ నిచ్చితార్థ వేడుకలకు ప్రముఖ పారిశ్రామికవేత్త కోటపాటి జనార్ధన్ హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన వధూవరులు దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వేముల గోపాలరావు నాదెండ్ల శ్రీనివాసరావు మర్రిపూడి మహేంద్ర పొద పాటి సాంబయ్య నల్లమోతు వెంకటేశ్వర్లు ముప్పాళ్ళ చంద్రమౌళి తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

ఆలయ భూములు వేలంపాట



విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం :దేవస్థానానికి చెందిన జొన్నవాడ గ్రామంలోని సర్వే నెంబర్ 28/1, 28/3, 29, 32-2, 34-2, 35-3, 36-2, 36-4, 102 లలోని మొత్తం ఎ. 38.15 సెంట్లు మాగాణి/మెట్ట భూములకు 3 సంవత్సరాలు కాలపరిమితికి గాను గురువారం పెనుబల్లి గ్రామంలో బహిరంగ వేలంపాటలు నిర్వహించుట జరిగినది. ఎ 0.55 సెంట్లు గల బిట్టు 1కి రూ.900 (గతంలో రూ 750) చొప్పున 69 బిట్లుకు గాను రూ. 62,100లు ఆదాయం లభించింది. ఈ వేలంపాటలో దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు దేవస్థానం సహాయ కమిషనర్, కార్య నిర్వహణాధికారి విరుపాపర్ఘుల గిరికృష్ణ గారు, దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, దేవస్థాన సిబ్బంది, పెనుబల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

మర్రిపాడులో వై ఏపీ నీడ్స్ జగన్)కార్యక్రమం

విశాలాంధ్ర -మర్రిపాడు : ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. (వైఏపీ నీడ్స్ జగన్)కార్యక్రమంను వైసీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, జే సి ఎస్ సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి, భీమవరం సొసైటీ అధ్యక్షులు సోమల మాధవ రెడ్డి గురువారం మర్రిపాడు మండల కేంద్రంలోని సచివాలయం ఎదుట నిర్వహించారు. ముందుగా గ్రామానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారాఅర్హులైన లబ్ధిదారులకు అందిన లబ్ధిని డిస్ప్లే బోర్డును అధికారులతో కలిసి ఆవిష్క రించారు. అనంతరం వైసిపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగమణి, ఈవోపీఆర్డి మస్తాన్ ఖాన్ ,సర్పంచ్ బిబిజాన్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెవుల శ్రీనివాసులు,వైసిపి నాయకులు సిద్దారెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, తదితరులు పాల్గొన్నారు.

జలదంకి మండల పరిధిలో పారిశుద్ధ్యం అధ్వానం

విశాలాంధ్ర-జలదంకి : జలదంకి మండలంలోని గ్రామాలలో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది అని సిపిఎం జిల్లా నాయకులు తాళ్లూరి మాల్యాద్రి అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు సరిగా అందడం లేదన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడి చెత్త కుప్పలు అక్కడ పెరిగిపోతున్నాయని దుర్గంధం ఎదజల్లుతుందన్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జలదంకిలో ఎస్సీ కాలనీలకు మంచినీరు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జలదంకి పార్టీ కార్యదర్శి ఆంథోనీ బాబు తదితరులు పాల్గొన్నారు.

2న సీనియర్ పెయింట్ వర్కర్స్‌కి అభినందన సభ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఏఐటీయూసీ అనుబంధ పెయింట్ వర్కర్స్ యూనియన్ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కందుకూరులోని సిపిఐ కార్యాలయంలో నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి పెయింట్ వర్కర్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ అనుబంధ పెయింట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జే రవి కోరారు . సిపిఐ కార్యాల యంలో గురువారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ నాయకులు పి బాలకోటయ్య వై ఆనంద మోహన్ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ పెయింట్ వర్కర్స్ యూనియన్ నాయకులు బిట్రా శీను,మాలకొండయ్య,పవన్,రోజ తదితరులు పాల్గొన్నారు.

గుంటుపల్లి, పోతుల నిశ్చితార్థ వేడుకకు పెళ్లి కానుక పంపిన నారా లోకేష్



విశాలాంధ్ర - కావలి : పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి దంపతుల కుమారుడు నిఖిల్ చౌదరికి, టంగుటూరు కు చెందిన పోతుల రాజేంద్ర ప్రసాద్, చైతన్య దంపతుల కుమార్తె గౌతమి సిరిల నిశ్చితార్థం ఒంగోలు లోని సాయి ఐటీఎ కన్వెన్షన్ లో గురువారం జరిగింది. జనసేన, టిడిపి ముఖ్య సమావేశం కారణంగా ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పెళ్లి కానుకను పంపించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు దామచర్ల జనార్ధన్ ద్వారా ఈ పెళ్లి కానుకను (పట్టు వస్త్రాలు) పంపి నిశ్చితార్థ జంటకు అందజేయించారు. నూతన జంటకు తన ఆశీస్సులను తెలిపారు.

టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ శనివారానికి మార్పు

విశాలాంధ్ర - కావలి : కాపు సంక్షేమ సేన (కెఎస్ఎస్) ఆధ్వర్యంలో మువ్వల వెంకటనారాయణ మెమోరియల్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నవంబరు 11 శనివారం నుండి ప్రారంభం అవుతుందని కాపు సంక్షేమ సేన కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. శుక్రవారం నుండి ప్రారంభం కావలసిన టోర్నమెంట్ వర్షాల వలన శనివారం కు మార్చడం జరిగిందని తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు టోర్నమెంట్ ప్రారంభం అవుతుందని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన జనసేన, కేఎస్ఎస్

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని జనసేన 6వ వార్డు ఇన్చార్జి సాదు మధుసూదన్ రావు- ఉమామహేశ్వరి దంపతుల కుమారుడు వంశీకృష్ణ - వెంకట భావన వివాహ కార్యక్రమంలో జనసేన నాయకులు, కేఎస్ఎస్ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య, కెఎస్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు సాదు శ్రీధర్, ఉపాధ్యక్షులు పసుపులేటి బాబురావు, పాలడుగు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జనసేన సీనియర్ నాయకులు తోకల వెంకటేశ్వర్లు, జనసేన వీర మహిళ వెంగల శెట్టి కళ్యాణి, తదితరులు పాపాల్గొన్నారు.